పి.వి.బి. శ్రీరామమూర్తి

# లాభం!



నమ్మాలేకానీ ఎంతటి అబద్ధాన్నయినా కళ్లతో చూసినట్టు చెప్తాడు భీమారావు. ఆఫీసులో అతని విషయం అందరికీ తెలిసిందే. ఇంటి దగ్గరమాత్రం అతనికి పట్టపగ్గాలుండవు. కారణం భీమారావు ఎంత డాంబికమయిన వాడో అతని భార్య అంత అమాయకురాలు. పల్లెటూళ్లో పుట్టి పెరిగిన అక్షరజ్ఞానం లేని మనిషి. ఒకసారి అర్జంటువని మీద విజయనగరం వరకూ విమానంలో వచ్చి అక్కణ్ణుఇంచి కారులో వచ్చానంటాడు. ఇంకోసారి శ్రీకాకుళంలో బీచ్‌లో ఏదో వస్తువు చవగ్గా కొన్నానని చూపెడతాడు. అలా భార్యని నమ్మిస్తాడు.

ఓసారి ఎక్కడికో కేంపెల్లి ఓ చీర పట్టుకొచ్చాడు. "అబ్బ! ఎంత బాగుందండీ" అని అతన్ని వాటేసుకొని, చీరని ముద్దుపెట్టేసుకుని, "ఎంతయిందండీ?" అనడిగింది భార్య.

"అయిదొందలు" అన్నాడు భీమారావు.

"అబ్బ, ఇలాటిదే పక్కింటి సరస్వతిగారు ఎనిమిదొందలేభయికి కొన్నారీమధ్యన" అంది కళ్లింతలు చేస్తూ.

"పిచ్చిమొహమా! వాడు అయిదు వందలిమ్మన్నాడు నేను రెండొందలే ఇచ్చాను. వాడు నాక్కాబట్టి ఇచ్చాడు. మనమంటే ఏమనుకున్నావు?" అన్నాడు.

ఆ తరువాత ఆడంగులందరూ కలిసినపుడు చీరను చూపెట్టింది భీమారావు భార్య. అడిగితే ధర చెప్పింది. వాళ్లు ముక్కుమీద వేలేసుకున్నారు. మాకూ తెప్పించు డబ్బులిస్తామన్నారు. ఆ రాత్రి భీమారావుకి ఆ విషయం చెప్పింది సరే చూద్దాంలే అన్నాడు భీమారావు.

భీమారావు ఏ వస్తువు కొన్నా దాని ధర సగం తగ్గించి భార్యకి చెప్పటం అలవాటు. తెచ్చి ఊరుకోక 'ఎంతవుతుందో చెప్పుకో' అని భార్యని అడగటం ఆమె చెప్పలేకపోవటం 'జడ్డిమొహమా!' అని ఆవస్తువు ధర చెప్పటం కూడా అతనికి అలవాటు. అప్పుడప్పుడు ఆమె చిన్నబుచ్చుకుంటుంది కూడా.

ఒకసారి ఆమె పుట్టినరోజుకి పాళ్లగాజులు చేయించాడు. అయిదు తులాల ఎత్తువి. ఆమె పొంగిపోయి "ఎంతయిందండీ?" అని అడిగింది.

"ఊహించు"

"కనీసం ముప్పయి వేలన్నా"

"జడ్డిమొహమా? వీటి ధర నలభైవేలు కానీ మనకి పదివేలుకే వచ్చాయి.

"అదెలా?" కళ్లప్పగించింది.

"మనకి తెలిసినవాడు షిప్పులో పనిచేస్తున్నాడు. మనతో అతనికి పని ఉంది. అందు వల్ల బిస్కట్ బంగారం మనకి చవగ్గా వచ్చింది" అన్నాడు.

"ఆఁ......" ఆశ్చర్యపోయింది అతని భార్య.

ఆ మర్నాడు.... "ఏమండీ.... నన్నెప్పుడూ జడ్డిమొహమనీ, నాకేం తెలీదని అంటారా? ఇవాళ నా తెలివి తేటలుకి మీరు డంగయిపోతారు తెలుసా?" అంది గోముగా.

"ఏంటే? అంత తెలివయిన దానివైపోయావ్!"

"ఆఁ.... కాకపోతే ఆరు మాసాలు సావాసం చేస్తే వారు వీరౌతారంటారే....."

"ఇంతకీ ఏంటే నువ్వు చేసిన ఘనకార్యం?"

"వినండి. మనకి ఆ గాజులు పదివేలుకే వచ్చాయన్నారుకదా? నేనవి ఇరవై వేలుకమ్మేశాను పక్కింటి పిన్నిగారికి. పదివేలు లాభం. ఇప్పుడేమంటారు?" అని ఇరవైవేలూ తీసి భీమారావు చేతిలో పెట్టింది.

భీమారావుకి వాళ్లంతా చలువలు కమ్మేసింది.